## బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు



ఉట్నూర్‌రూరల్: ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

ఇంద్రవెల్లి, నవంబర్ 23 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. గురువారం మండలంలోని జైత్రంతండా, శ్యాంపూర్, సలేవాడ, దేవ్‌నగర్ గ్రామాల్లో వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు ఈవీఎంలను చూపుతు కారు గుర్తుపై ఓటు వేయాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, జీవ వైవిధ్య కమిటీ సభ్యుడు మర్సుకోల తిరుపతి, నర్సాపూర్(బీ) సర్పంచ్ కళావతి, ధీర్సయిపేట్ సర్పంచ్ అంకవ్వ, సెడ్మాకి సీతారాం, హరీశ్, పాండురంగ్, సత్తన్న, భూమన్న, గంగారాజు, మిలింద్, వినోద్, శంకర్, ధనరాజ్, విజయ్, లింగుపటేల్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: ప్రచారం చేస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

## ఇంద్రవెల్లి మండలంలో..



ఇంద్రవెల్లి: కేస్లాగూడ(ఎం)లో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీటీసీ మడావి భీంరావ్

ఇంద్రవెల్లి, నవంబర్ 23 : మండలంలోని మామిడిగూడ, అంజి, బొడ్డిగూడ, కొబ్బయిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేస్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కేస్లాగూడ(ఎం) గ్రామంలో ఎంపీటీసీ మడావి భీంరావ్ గడపగడపకూ వెళ్లి ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఒకటో నంబర్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అహ్మద్, వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, సర్పంచ్ కుడే కైలాస్, నాయకులు పోటే సాయినాథ్, గణేశ్‌డోంగ్రే, జాదవ్ ప్రకాశ్, రాంనివాస్ పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి డీటీసీవోగా డాక్టర్ సాయిప్రియ

ఎదులాపురం, నవంబర్ 23 : ఇన్‌చార్జి జిల్లా క్షయ నివారణ అధికారిగా డాక్టర్ సాయిప్రియను నియమిస్తున్నట్లు డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో డాక్టర్ సాయిప్రియ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ మెట్‌పెల్లివార్ శ్రీకాంత్ ఇటీవల హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎండీ రేడియో-డయాగ్నోస్టిక్ విభాగంలో పీజీకి ఎంపికయ్యారు. ఆయన స్థానంలో గుడిహత్నూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, టీబీ విభాగంపై అన్ని విషయాలపై అనుభవం ఉన్న డాక్టర్ సాయిప్రియను నియమించారు. తనపై నమ్మకంతో జిల్లా క్షయ నివారణ అధికారిగా ఇన్‌చార్జీ బాధ్యతలు ఇచ్చిన డీఎంహెచ్‌వోకు ధన్యావాదలు తెలిపారు. దీంతో తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్ అసోసియేషన్ (టీపీహెచ్‌డీఏ) ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్‌గా నియామకమైన సందర్భంగా కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టీపీహెచ్‌డీఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం. శ్రీధర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ హరీశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ వంశీకృష్ణ, కన్వీనర్ డాక్టర్ ఉడుగుస్వామి, కార్యదర్శి డాక్టర్ శ్రావ్యవాణి పాల్గొన్నారు.



జైనథ్ : తరోడలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ఎంపీపీ గోవర్ధన్, నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాళ్లు

# గడపగడపకూ గులాబీ శ్రేణులు

- సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 23 : ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది నియోజకవర్గంలో బీఆ ర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు మద్దతుగా పట్టణం లోని సంజయ్‌నగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పథ కాలు, మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరిం చారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జోగు రామ న్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరో వైపు పట్టణంలోని 34వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే జోగు రామన్న సతీమణి జోగు రమ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. మహిళలకు బొట్టు పెడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.మహిళా నాయకురాళ్లు బీఆర్ఎస్ గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోరెత్తిం చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అజయ్, రాజు, శ్రీలత, రాము, తిరుపతి, బడాల సుజాత, ఆవుల వెంకన్న, లక్ష్మణ్, నాయకులు స్రుజన, బుట్టి శివకు మార్, రంగినేని శ్రీనివాస్, గంగేశ్, రమేశ్, అలోక్, మహేందర్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌రూరల్: కాలనీలో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

### అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 23 : అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి మారోమారు ఎమ్మెల్యేగా జోగు రామన్నను గెలిపించాలని బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు కోరారు. జిల్లా కేంద్రంలోని చించరవాడ, బ్రాహ్మణవాడ కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అమలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యే సతీమణి జోగు రమ, మాజీ కౌన్సిలర్ దేశెట్టి ప్రభావతి, జోగు రమణి, ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్ సతీమణి బండారి అనూష, అత్యం ఆశమ్మ, కొప్పుల రాణి, అబ్బిడి సరిత, జీవిత, లావణ్య, స్వప్న, సంధ్య, సుధా, విమల, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

### తరోడ గ్రామంలో..

జైనథ్, నవంబర్ 23 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. మండలంలోని తరోడ గ్రామంలో ఇంటింటికి తిరు గుతూ ప్రచారం ముమ్మరం చేశారు. అనంతరం గిమ్మ, జామిని గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఊశన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింగ్‌రావ్, సర్పంచ్‌లు ప్రభా కర్, కేశవ్, వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సుభిక్ష పాలన



సోనాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

నార్నూర్,నవంబర్ 23 : బీఆర్ఎస్ అధికా రంలోకి వస్తేనే రాష్ట్రంలో సుభిక్ష పాలన సాధ్య మని బీఆర్ఎస్ నాయకుడు జాదవ్ ప్రకాశ్ అన్నారు. గురువారం మండలంలోని సోనా పూర్, బేతల్‌గూడ గ్రామాల్లో ప్రచారం నిర్వ హించారు. మ్యానిఫెస్టో గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయ కులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిద్దామన్నారు. కార్యక్రమంలో కనక సత్యనారాయణ, జాదవ్ ఉత్తమ్, రాహుల్, పరమేశ్వర్, జితేందర్, బ్రహ్మా నందం, రవీందర్‌రాజ్, నగేశ్, బొజ్జుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

### కోవలక్ష్మికే ఓటు

నార్నూర్, నవంబర్ 23 : ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికే ఓటు వేస్తామని గ్రామపెద్దలు పేర్కొ న్నారు. గురువారం మండలంలోని బాబేఝరి గ్రామ పంచాయతీ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, గ్రామపెద్దలు, యువకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫె స్టోను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి కైలేశ్వరీసాగర్, డీసీసీబీ డైరెక్టర్ పూసం రాము, మడావి లింగు, పెందోర్ జంగు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 23 : ఎన్నికల విధులు సమర్థవం తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సూక్ష్మ పరిశీలకులకు సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సాధా రణ పరిశీలకులు నితిన్ కే పాటిల్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వ హణలోని ప్రతి అంశంపై సూక్ష్మ పరిశీలకులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్‌కు ముందు, తర్వాత ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చాలని అన్నారు. మాక్ పోల్ నిర్వహణ సమయంలో ఏజెంట్లు ఎంత మంది వచ్చారో సరి చూసుకోవాలని, తప్పనిసరిగా 50 ఓట్లతో మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. ఏజెంట్ల సలహాలు, సూచనలు నోట్ చేసుకొని సాధారణ పరిశీలకులకు తెలియజేయాలన్నారు. మాక్ పోల్ అనంతరం ఓట్లను క్లియర్ చేసేందుకు క్లియర్ బటన్ నొక్కాలని, ఈవీఎం లను సీజ్ చేసి రెసెప్షన్ కేంద్రంలో అందజేయాలని అన్నారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ అందించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, ఆదిలాబాద్, బోథ్ మైక్రో అబ్జర్వర్లు, అధికా రులు పాల్గొన్నారు.